Scanning

11/12/02 Telugu Books

Afternoon section
from 2 → 10.

~~TOT~~.
Title of the Book:

Sri Ramayanam - Kiskinandakanda

Scanning completed on 11/12/02

Total No of page → 490.

) Title of the Book SR~~Raju~~

Raju, KaviRaju Premikudu.

Total No of Pages. → 130

Completed

Raju

కోటిలింగశతకము

ఇది

సత్యవోలు అప్పారావుచే

[illegible]

మానవసేవాపత్రికయందు

[illegible]

[illegible]

శ్రీ మనోరమా, బ్రౌన్ ఇండస్ట్రియల్ మిషన్ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1912

వెల 3 అణాలు

Scanning

11/12/02 Telugu Books

Afternoon section
from 2 → 10.

~~TOT~~.
Title of the Book:

Sri Ramayanam - Kiskinandakanda

Scanning completed on 11/12/02

Total No of page → 490.

) Title of the Book SR~~Raju~~

Raju, KaviRaju Premikudu.

Total No of Pages. → 130

Completed

Raju

...భ నిలయము

మానవసేవ.

సకలవిషయములం జర్చించు

మాసపత్రిక.

వివరము.

పత్రికాసంపాదకులు — నాళము కృష్ణారావు, సత్యవోలు అప్పారావు.

మ. నరవరన్ స్వర్ణమనేకభూషణములై గన్పట్టు చందంబునన్
బరమాత్ముం డఖిలప్రపంచమయుడై భాసిల్లుగావన్ జరా
చరరూపోజ్జ్వలసర్వభూతములకున్ సంప్రీతి గావింపుమున్
నిరతిన్ మానవసేవ సర్వజనముల్ నిత్యంబు సేయందగున్

భూమండలమున మనభరతఖండము తక్క తక్కినదేశములెల్ల నాగరికాగ్రగణ్యములై సమస్తసౌఖ్యములతోం దులతూగుచు భూలోకస్వర్గములై యాభాసిల్లుచున్నవి. నిన్నమొన్నటివఱకును గన్నులు దెఱవని విదేశీయులు తమ గాఢనిద్రనుండి మేల్కాంచి యొక్కపెట్టున మహోన్నతదశ నందుచున్నారు.

అనేకశతాబ్దములకు బూర్వమే లోకపూజ్యులగు మహర్షులచేతను, జగద్విఖ్యాతయశులగు చక్రవర్తులచేతను, దేశభక్తులగుప్రజలచేతను ప్రకాశించుచు సకలలోకగురుత్వము నధిష్ఠించిన మన భరతవర్షము నేడు కళాహీనమై యధఃపతితమగుచున్నది.

అశేషశేముషీధురంధరులగు దేశబంధు లహోరాత్రములు శ్రమపడి సముపార్జించిన జ్యోతిశ్శాస్త్రము గగనకుసుమమైనది. వైద్యశాస్త్రములు మందునకైన గానరాకున్నవి. శిల్పములు స్వల్పములైనవి. చేతిపనులు చేజారిపోయినవి.

అజ్ఞానవ్యాధిగ్రస్తమై ప్రాణమాత్రావశిష్టమై యున్న మనదేశదేహమును సమయసముచితోపాయసిద్ధౌషధసేవనంబున నారోగ్యయుక్తముగ జేయక కతిపయకాల ముపేక్షించితిమేని యపాయము సంభవించును. కావున మనయార్యసన్మతమును సముద్ధరింపవలయును. మనయాచారముల సంస్కరించుకొనవలయును. సారస్వతము నుజ్జీవింపజేయవలయును. ప్రకృతిశాస్త్రముల బలపరచుకొనవలయును.

ఇవ్విధమున మానవసేవ సేయవలయుననియే యీ 'మానవసేవను' నెలకొల్పినారము. మానవసేవయే దేశసేవయు, దేశసేవయే యీశ్వరసేవయు గావున దీనిం జేపట్టి మీపట్టివలెం బోషించుభారము మీపయిం బెట్టినారము.

64 పుటలను గలిగి, చిత్రపటశోభితమై విలసిల్లు నీపత్రిక సర్వజనసులభముగ నుండునట్లు సంవత్సరమునకు రు. 3 లు మాత్రమే చందా నేర్పరచినారము. అభిమానులకు రు. 5 లు; పోషకులకు రు. 10 లు; రాజపోషకుల యాదరము వారి యనుగ్రహాధీనము.

మానవసేవాకార్యస్థానమున వెలకు దొరకు గ్రంథములు.

1. కబీరు.—(ఇందు చరిత్రాంశము వచనముగను, ఉపదేశములు పద్యములుగ నుండును.) అత్తిలి సూర్యనారాయణగారిచే రచియింపబడినది. 0-2-0

2. బంగాళాదుంప.— నిడదవోలు వేంకటరావుగారిచే రచియింపబడినది. 0-2-0

3. అగ్గిపెట్టెలయంత్రశాల.—కందుల శ్రీమన్నారాయణగారిచే రచియింపబడినది. 0-4-0

4 లోకపావనశతకము.—(ఇందలి పద్యములు భక్తిరసము నొలికించును) ఆదిపూడి సోమనాథరావుగారిచే రచింపబడినది. 0-2-0

5. కోటిలింగశతకము.—(రామలింగేశశతకమున ననుసరించి వ్రాయబడినది. ఇందలిపద్యములు నీతిని దేశభక్తిని పురికొల్పును.) సత్యవోలు అప్పారావుగారిచే రచియింపబడినది. 0-3-0

6. స్త్రీలయెడ మనము గావించు పంచమహాపాతకములు. నాళము కృష్ణారావుగారిచే రచియింపబడినది. 0-1-0

7. వీరమతి.—(వీరరసప్రధానమైన యైదంకముల నాటకము. ఇందు దేశాభిమానము, స్వార్థత్యాగము, స్త్రీసాహసము ప్రదర్శింపబడును) మంగిపూడి వేంకటశర్మ, ముట్నూరి వేంకటసుబ్బారాయుడుగార్లచే రచియింపబడినది. 0-10-0

8. భారతీయసందేశము.—(స్వదేశాభిమానమును, విదేశయాత్రవలని ప్రయోజనములను వెల్లడించు నొక భాణము.) కవుకొండల వేంకటరావుగారిచే రచియింపబడినది. 0-1-6

9. భక్తితరంగిణి.—(ఇందు భగవద్భక్తి, దేశభక్తి, మానవసేవ మున్నగువాని గూర్చినపద్యములు గలవు.) 0-2-0

కోటిలింగశతకము.

సీ. శ్రీలఁ జెలంగు నీక్షితిజీవరాసుల సతతంబు గాపాడు సామి యెవరొ
దుష్టశిక్షణమును శిష్టరక్షణమును సలుపుచు నుండెడి సామి యెవరొ
కరుణతో దీనులఁ గాచి మన్నించెడు సదయులఁ బ్రోచెడు సామి యెవరొ
వికలవర్తనమును వెన్నంటితఱుముచు సమబుద్ధి నొసఁగెడు సామి యెవరొ
యెఱుఁగలేనట్టి మూఢాత్ములెందరైన గలరు భువిలోన వారితోఁ గలసిమెలసి
యుండునరులకు గష్టంబు లుండకున్నె? కుటిలజనభంగ! సత్సంగ! కోటిలింగ! 1

సీ. సకలపదార్థముల్ సమకూర్చి జీవుల పరకృపామతి బ్రోచు పటుకాంతు
గాఢమౌ కలుషాంధకారంబు నెడబాపి చక్కఁగాఁ గాపాడు చందమామ
మానసంబులలోన జ్ఞానతేజంబును ప్రసరింపఁజేయు ప్రభాకరుండు
శాంతాదిగుణముల సమకూర్చి తనవారి సంతుష్టులుగఁ జేయు సంపద్దాత
ఆదిమధ్యాంతశూన్యుఁడై యలరువాఁడు నున్నవాఁడును లేఁడనుకొన్నవాఁడు
మానసోద్యానవీథుల మరిగినాఁడు కుటిలజనభంగ...... 2

సీ. అచలకింజల్కంబు నానందరసపూర్ణమై వెలుఁగుచు మానసాంబుజంబు
నిగుడుచునుండంగ నెఱిఁ గానలేక సంసారసాగరనిమజ్జనము కలిమి
కాసారముల చెంత కాననంబుల పొంత పర్వతశ్రేణుల పాదపముల
జడమతి పుష్పమంజరులకై సతతంబు సంచరింపఁడె పూఁట సలుప నెంచి
శాంతమును సత్యభాషయు శమము దమము విమలవిజ్ఞానమును గల్గు విబుధవరుల
చేయుబోధల వినకున్న చేటుగాదె? కుటిలజనభంగ...... 3

సీ. సకలశాస్త్రంబులసార మెఱింగిన ఘనమైనపాండితి గలిగియున్న
బ్రహ్మచర్యంబును బడిబడి సల్పిన తీర్థాలవెంబడి తిరుగుచున్న
క్రతువుల నెప్పుడు గావించుచుండిన వ్రతములఁ జేయుచు వఱలుచున్న
యతివేషములఁ దాల్చి యాచించుచుండిన వేదాంతవేద్యులై వెలయుచున్న
రిత్తకోరికలకు లోఁగి బత్తితోడ నెన్నిపూజలఁ జేసిన నేమిఫలము
ధర్మసత్యశౌచంబులఁ దప్పువారు కుటిలజనభంగ...... 4

సీ. అనవరతంబు మోహాటవిలోఁ బడి చరియించు యువతీకుచగిరులందు
గొండ్లి సేయుచునుండు గొంటుతనంబున నాశ లన్ శాఖల నత్తమిల్లు
విమలవర్తన మను విజ్ఞానవల్లరీ పుష్పమంజరులను ఫుణికివేయు
గొనము లేకుండుట ననరాని కార్యంబు లెన్నెన్ని జేయుచునున్న సుంత
తనివి నొందఁడు మానసవనచరుండు। రాగలతబద్ధుఁడై యుండి భోగపరత
దేహ మస్థిర మనుమను తెలియలేఁడు కుటిలజనభంగ........ 5

సీ. జలములో సతతంబు నేకమాటఁ జేసి పరమపావనుఁ డంచు బలుకఁదగునె
యుపవాసముల నుండి వపువు సుక్కఁగఁజేయ పరమపావనుఁడంచు బలుకఁ దగునె
సంగేచ్ఛలేమిచే సకియపొం దెడబాయ పరమపావనుఁడంచు బలుకఁ దగునె
యాకలంబుల మెక్కి యన్నంబు దినకున్న పరమపావను డంచు బలుక దగునె
మోక్ష మిచ్చుట కివ్వియే మూలమైనఁ। జేఁపలు దరిద్రజనములు జెందకున్నె
పండులును వానరంబులు సఫలముక్తి? కుటిలజనభంగ........ 6

సీ. ధనకాంక్ష లేక సద్ధర్ములై యుండుట వేషధారణ లేక వెలయుచుంట
కాయకష్టంబుచేఁ గలుగు ధనంబున జీవయాత్రను జెల్లఁ జేయుచుంట
అందఱ మొక్కటే యనుమాట నెరనమ్మి పరులసౌఖ్యమునకై పాటుపడుట
ప్రాయంబు బుద్ధప్రాయంబుగా నెంచి క్షాత్రధర్మంబుతో జరుగుచుంట
మానవుల మనోవీథుల మసలినట్టి। దినములు గతించిపోయె నీదేశమందు
కలరు దుర్జను లీనాఁడు కలవు తీర కుటిలజనభంగ....... 7

సీ. వేషభాషలలోన విద్వాంసు లన నుండి నీతివర్తన లేని నీచమతులు
జపతపంబులఁ జేయ నిపుణులై యుండి సత్యభాషణ లేని చపలమతులు
నీతిని బోధింప నేర్పరులై యుండి దుర్వర్తనము సేయు దుష్టమతులు
పరకాంతలను గూడఁ బాడిగా దనుచుండి వేశ్యలతో నుండు వికలమతులు
తగనివేషంబులను దాల్చి పొగడుకొనుచు। మోసపుచ్చఁగ నేర్తురు మూఢమతుల
సాధువులచెంతఁ తమయాట సాగిరాదు. కుటిలజనభంగ....... 8

సీ. ధనము గల్గినదంచు తగనిగర్వమె కాని బుధుల నాశ్వాసించు బుద్ధి లేదు
విద్య నేర్చితి నంచు విఱ్ఱవీగుటె కాని మంచిచెడ్డల నెంచు మనసు లేదు
కర్మిష్ఠి నేనంచు కరము బల్కుటె కాని వారాంగనాసక్తి వదలలేదు
తత్వవిదుఁడ నంచు తాఁ జెప్పుటయె కాని పరమసన్మార్గంబు బాయలేదు
సంఘసంస్కారుల మటంచు జాటువారి। కడన దుర్వర్తనంబులు కదలలేదు
కాల మొకరీతినుండదు గాదె జగతి? కుటిలజనభంగ....... 9

సీ. చేరి సంస్కారులఁ జేయఁ జూతురు గాని సేమనుర్గుణంబుల నెమకలేరు
పరకాంతలకు విద్య గరప నెంతురు గాని సమవా మాథ్యంబు తెలుపలేరు
జాతిభేదము లేల జనుల కంచురు గాని వెలిపత్రికల బాసి మెలఁగలేరు
అన్నమాటల తప్ప ననుచుందురే గాని పరుషవాక్యములను బాయలేరు
పైపటాటోపముల జూచి భ్రాంతి జెంద, పేరునకుమాత్రమే గొప్పబిరుదు దాల్చి
మోసపుత్తురు ప్రజల నీవేసగాండ్రు, కుటిలజనభంగ.......... 10

సీ. సత్య సంధుఁ డటంచు సభలలోఁ జాటిన మాత్ర ప్రల్లదములు మాటువడునె
నీతి మంతుఁ డటంచు నెంతవర్ణించిన తగని దుర్గుణములు దగ్గమానె
దాన సీలుఁ డటంచు తనవారు వాడింప పిసిని గొట్టుతనంబు విసిగిపోనె
కరుణా మయుఁ డటంచు కరము బల్కుచునున్న మాంసభోజనములు మాటుపడునె
నడవడులు జక్కఁగా లేని నరులు పరుల, మోసపుచ్చఁగ దాల్చరే వేసములను
వాని జూచి భ్రమించెదు వారు గలరె, కుటిలజనభంగ............... 11

సీ. కమలాక్షి సొగసుకన్గవ గాంచి మది సొక్కి కలయఁగా వలెనను కాంక్ష బొడమ
తరుణుల యధరముల్ తలిరాకులని నమ్మి స్మరచాపహతి జెంది మరులు గొనుచు
పొలతుల కనుసన్న దిలకించి విలసించు మరుబారి కోర్వక పొరలి పొరలి
సకలసౌఖ్యంబులు శాశ్వతములె యని భావించు మోహ విభ్రాంతి జెంది
కాని దలపఁడు వ్యాద్యభిమానగ్రస్త, మైన దేహ మస్థిరమని యాత్మలోన
జడమతుల వేరి తరమౌను చక్కఁజేయ, కుటిలజనభంగ............ 12

సీ. పరమపావనలైన పడతుల నీక్షించి మదనార్తిఁ గుందు దుర్మార్గుఁ డొకఁడు
చెలికాడ నిను బాసి మెలఁగలేనని కూర్మి జూపి మోసముచేయు కుంత యొకఁడు
సభలలో నీతుల జక్కఁగాఁ దెల్పుచు నవ్వుల నెగవేయు నధముఁ డొకఁడు
మంచివారినిఁ జూచి మది సహింపఁగలేక దూరి నాశము గోరు దుష్టుఁ, డొకఁడు
నీతిమంతుఁడు, కూర్మిసంగాతకాఁడు, సత్యవాక్యసంపన్నుఁడు సంప్రదాంత
గాఁడె యీనాఁడు లోకులు గౌరవింప, కుటిలజనభంగ................. 13

సీ. స్నానంబు గావించి సన్నదువ్వలువలు మేన విభూతియు మెఱయఁజేసి
తావళంబుల దాల్చి తపసి నా బనుటకై తగియె యుంటి నటంచు తనివినొంది
చల్దికూడు కుడిచి చయ్యన సేతెంచి వీధుల యాచించు విప్రవరుఁడు
కరుణానిధే యంచు కరముఁ బల్కుచునున్న పరమభక్తుం డనఁబడునె చెనటి
అట్టి దుర్మార్గు లుండిన యవని సుజన, సంఘమైనను దౌర్బల్యసమితిగాదె
మోసగాండ్రకు గుత్తపు లీ వేసగాండ్రు, కుటిలజనభంగ......... 14

సీ. తుంటరు లగువారి నంటి వర్తించుట తగదు కోవిదులకు దాన(జెడరె
మాటనేర్పరి యంచు మనసిచ్చి మెల(గిన నరులతో కొండెముల్ నమ్మబలికి
మిత్రుల నెడబాపి శత్రుత్వమును జూపి కార్యముల్ చెఱుపును గాదె చెనటి
గుణముకలా(డని కూడ రా నిచ్చిన తప్పు ద్రోవల(బెట్టి ముప్పు దెచ్చు
నట్టి దుర్జనుమైత్రి నీ యవనిలోన, గలిగి యుండుట తగదెప్డు ఘనమతులకు
సజ్జనులమైత్రి గోరరే సాదు జనులు, కుటిలజనభంగ.................. 15

సీ. కోతి చేతను బట్టు కుసుమంబు దలపంగ పలుగాకితోనుండు పండితుండు
చిలుకతో మెల(గెడు చిఱుత కప్ప దలంప పలుగాకితోనుండు పండితుండు
చలిచీమ గమిలోన మెల(గెడు సర్పంబు పలుగాకితోనుండు పండితుండు
పాదరసంబులో నీదులాడు పసిండి పలుగాకితోనుండు పండితుండు
గాన విబుధులు దుష్టులతోన మైత్రి, బాసియుండుట న్యాయంబు దోస మెఱి(గి
కోవిదుల బుద్ధి చెఱుప(డే కొండెకాడు, కుటిలజనభంగ.................. 16

సీ. మిత్రులవలె తారు మెలగుచు నుండియే హానిసేయుదురయ్య మాన హీను
లట్టివారిని(జేర్చునట్టి వారికి నున్న గౌరవం బెల్లను గంగ(గలయు
నమ్మి వర్తించెడు నరులకు ద్రోహంబు చేసిన నర్గాన చేటు గాదె
మంచి పెద్దల నెంచి మనుచుండు వారెపో ధర్మాత్ము లనుటకు తగిన వారు
కొండెముల చెప్పు మూర్ఖుల గొనము నెఱి(గి, దూరముగ బారద్రోలుచు ధీరమతులు
మసలు చుండిన తమకీర్తి మాటు వడునె, కుటిలజనభంగ.................. 17

సీ. అన్నదమ్ములతోడ నత్త మామలతోడ తల్లిదండ్రులతో నితరుల తోడ
కలహించి సజ్జనుల్ గానంగ బడినచో కపట భక్తిని(జూపి గౌరవమును
పొందితి నంచు నుప్పొంగుచుండెడిధూర్తు చేర నీయగరాదు ధీరమతులు
గుణవిహీనులరైనకుటిల వర్తనులను దరిజేర్చువారి వర్తనము చెడదె
నీతిమాలినవారిని నేర్పుతోడ, తరుము చుండుట న్యాయంబు ధన్యమతులు
కొంపలను మాప(జూడరే కూళజనులు, కుటిలజనభంగ.................. 18

సీ. మేలైన వస్త్రముల్ మేన దాల్ప(గవచ్చు పరులచే నిందింప(బడక యున్న
కొంప లెందరివైన(గూల(ద్రోయ(గవచ్చు మానాభిమానముల్ మాయమైన
సతుల చెంతను జేరి సరస మాడగవచ్చు సిగ్గును బిడియంబు బుగ్గియైన
కొండెంబు చెప్పెడి గొనమె యుండ(గవచ్చు పరుల నిందలకు తా వెరవకున్న
నీతిమాలినవారెపో సెగడు చుంద్రు, వారి వెనువెంట దిరిగెడు వారలెల్ల
నీచు తోటను దూషింప నేరమానె, కుటిలజనభంగ.................. 19

సీ. సంఘసంస్కారంబు సలుప నెంచుటె కాని యింటిలోపలి రోఁత నెఱుఁగలేరు
నీతివాక్యంబుల నేర్చి చెప్పుటె కాని తమయవినీతులఁ దలఁపలేరు
పరులదుర్మార్గంబుఁ బాపఁ జూచుటె కాని తమదుర్గుణంబులఁ దఱుమలేరు
ఇతరులపోరాట నెఱిఁగి తీర్చుటె కాని ఘాతుకవృత్తుల గడవలేరు
గీ. గొప్పవారల మంచును జెప్పువారు, సభలలో సామవాక్యముల్ చాటఁగలరు
కాని సద్వర్తనంబును బూనలేరు, కుటిలజనభంగ ! సత్సంగ ! కోటిలింగ ! 20

సీ. ధర్మశాస్త్రంబుల మర్మ మెఱింగియు ఘాతుకులను బ్రోచు ఘనులు లేరె
సామవాక్యంబులఁ జక్కఁగాఁ బల్కుచు కన్నగాండ్రై యుండు ఘనులు లేరె
పరకాంతలను గూడఁ బాప మనుచుఁ జెప్పి కనబడ్డసతిఁ గూడు ఘనులు లేరె
త్రాగుపోతుఁదనంబు తగ దని బోధించి కల్లుసారా త్రాగు ఘనులు లేరె
గీ. నీతివాక్యంబులను నేర్చి నేర్పుతోడఁ, జెప్పుటకు పెద్దలే యైనఁ జెడుగుపనుల
వదలి జీవింప ఖలులకు వశమె తలప, కుటిలజనభంగ 21

సీ. కారణములు లేని కలహంబు గల్పించి యొరులతోఁ బోరుచు నుండుటయును,
కరుణ లేకుండుట, కపటస్వభావంబు, పరవధూగమనంబు, పరధనంబు
గైకొనఁ జూచుట, కల్లలాడుటయును, త్రాగుపోతుతనంబు; తనివిలేమి;
పరువు మర్యాదయు పాటింపకుండుట, సజ్జనదూషణ, స్వజననింద,
గీ. తలఁపఁ దగనివేషంబును దాల్చుచుంట, యనఁగఁ బరఁగుచు నుండు నీయవగుణములు
సహజసామ్రాజ్యములు దుష్టసంఘమునకు, కుటిలజనభంగ 22

సీ. మ్రుచ్చిమిసేయించి మాటలఁ దెప్పించి న్యాయమార్గంబున నడచువారు
గొంతులు కోయించి గొప్పదుస్తులు గాల్చి నీతుల బోధించి నెగడువారు
తగవులఁ గల్పించి ధనమార్జనము చేసి ధర్మాత్ము లనుపేరు దాల్చువారు
సమకూర్చి యుంచిన చందాల నెగబెట్టి పరహితకారులై ప్రబలువారు
గీ. తలఁపఁ దగనివేషంబులఁ దాల్చి కరము, పట్టణంబుల జనులను బాధపెట్టి
బ్రతుకఁజూతురె యొరులకుఁ బట్టువడక, కుటిలజనభంగ 23

సీ. అందఱి మొక్కలే యని నమ్మవలె నన్న నసమానబుద్ధియే యాసహిల్లు
బీదల సమబుద్ధి నాదరింపఁగ నున్న పిసినిగొట్టుతనంబు కసరికొట్టు
విద్యయు బుద్ధియు వెలయుచునుండినా గర్వంబు తలకెక్కి కదలనీదు
మరులు చిక్కఁగఁబట్టి మనసు నిల్పగనున్న పంచబాణుఁడు చాల ప్రల్లదుండు
గీ. మలఁగు వెనువెంట నెప్పుడు మరణకాంత, కాలచక్రవేగము భయంకరము గాదె
సమయ మెన్నఁడు దుర్గుణసమితి జగతి, కుటిలజనభంగ 24

సీ. ఇతరులదోషంబు లెన్నుచుండుట కన్న దనతప్పులను జూచుకొనుట మేలు
పెఱవారిమాటల బిఱుగు సేయుట కన్నఁ దనమాటలోఁ దప్పు గనుట మేలు
పరులవర్తనఁ జూచి బాగులేదనుకన్నఁ దనవర్తనముఁ జూచికొనుట మేలు
ఇరుగింటికలహంబు నెఱిఁగి నవ్వుటకన్నఁ దనయింటిపోరాటఁ దఱుమ మేలు
గీ. తమకుఁ గలయట్టి తప్పులఁ గానలేక, త్రుళ్ళిపడుచుందు రయ్యయో దుర్ణయాత్ము
లట్టివారిని దరిజేర్ప నర్హమగునె, కుటిలజనభంగ............... 25
సీ. కొందఱు యోగ్యుని కొఱగాఁ డనుచు నుండ జాలి లాలించు సజ్జనులు లేరె
కొండెకాఁ డితఁ డంచు కొందఱు పలుకంగ విని పాప మనుచుండు జనులు లేరె
మాయలాఁ డితఁ డంచు మఱి కొంద ఱని దూఱఁ బుణ్యాత్ముఁ డని పల్కు బుధులు లేరె
గుణవిహీనుఁ డటంచుఁ గొందఱు నిందింప నుతిసేయుచుండు పండితులు లేరె
గీ. మంచివారలఁ జూచి సహింపలేని, నీతిమాలిన కుమతుల నింద కేమి
సజ్జనులు మెచ్చవలె గాని సాధుజనుల, కుటిలజనభంగ............... 26
సీ. కమలినీపత్రసంగతజలబిందువు గతి చంచలంబు జీవితము సూవె
కాయము దలపోయఁగా రోగపీడితం బభిమానమునకును నాస్పదంబు
సంసారమన్న నో సకలపాతకముల నిలయంబు సుజ్ఞాననిందితంబు
లోకముఁ జూడఁగా శోకనిమగ్నంబు ఘోరదురాచారఘూర్ణితంబు
గీ. గాన సజ్జనసేవయే కరము చేయు, చుండవలయును దురితంబు లండఁ జేర
వట్టివారలె పుణ్యాత్ము లందు నిందు, కుటిలజనభంగ............... 27
సీ. కన్నులపండువై కానఁబడు నటంచుఁ జిన్నిబాలల పెండ్లి సేయ నేల?
కన్నెప్రాయమునాఁడె కాంతలు ధవుఁ బాసి వైధవ్యమును పొంద వగవ నేల?
పొరుగువారలు చూచి పొలఁతియవస్థకుఁ జింతింపఁ గని సిగ్గుజెంద నేల?
కటకటా మనబాల కర్మ మీగతి నుండ నెవరివశం బని యేడ్వ నేల?
గీ. నిర్మలజ్ఞానమునకు సద్ధర్మమునకు, సకలసుఖనివహముల కాస్పదము గానఁ
దెలిసి వయసునఁ బెండిలి సేయ రాదె, కుటిలజనభంగ............ 28
సీ. కొంకక గుజ్జనగూళ్లు మెక్కెడునాఁడె మగనిసయ్యాటల మరగవలెనె
చిన్నారిపొన్నారి చిఱుతప్రాయమునాఁడె పిల్లలతల్లులై పెరగవలెనె
కూకటి వేణితోఁ గురులు కూడనినాఁడె వైధవ్యమును బొంది వగవవలెనె
అచ్చనగండ్లాట నాడుచుండెడినాఁడె దుఃఖవారాశిలో దుముకవలెనె
గీ. పండితుల మంచు జెప్పు నీబాడబులకు, సిగ్గు లేకుంటచే నిట్టిచేటు గలిగె
ననదలై యున్న యబలల కనవరతము, కుటిలజనభంగ............ 29

సీ. తోడికాంతలతోడఁ గూడి పేరంటంబు సేయబోవుట లింక చెల్లె నాకు
ఘమఘమవాసనల్ గ్రమ్ముపుష్పంబుల ధరియించువేళలు తప్పెనాకు
మంచిచీరలు గట్టి మావారు నసుబిల్వఁ బోయి సేవించుట పోయె నాకు
మగఁడు చేరఁగ బిల్చి మల్లెలు సిగజుట్టు తరుణంబు లన్నియుఁ దరలె నాకు
ఎట్టు లోపుదు విరహార్తి నింకమీఁద, నెట్లు గడపుదు ప్రొద్దుల నింకమీఁద
ననుచు విలపించు విధవల యార్తి వినవె, కుటిలజనభంగ ! సత్సంగ ! కోటిలింగ ! 30

సీ. మనసులోపలి చింత మల్లడిగొనుచుండ దాచివేయంగ నాతరముగాదు
పైకొన్న వలవంత బయలుపడుచునుండ దాచివేయంగ నాతరముగాదు
కామికెప్రాయంబునఁ గోర్కె లువ్విళులూర దాచివేయంగ నాతరము గాదు
విరహార్తి నొందెడువేళ భావజుబాధ దాచివేయంగ నాతరము గాదు
పతిని బాసిన భామకు బ్రతుకదేల ?, ధవుఁడు లేనట్టి మగువకు ధన మదేల ?
యనుచు విలపించు విధవలయార్తి వినవె, కుటిలజనభంగ............... 31

సీ. అడవిని గాసినయట్టి వెన్నెల సుమ్ము పతిలేనిభామ యౌవనము దలఁప
వనమున వర్షించు వారివాహము గాదె చెలువుని బాసిన చేడెకోర్కె
కాననంబున బూయుఁ గమ్మసంపఁగి జువ్వె సుందరాంగుఁడు లేని సోయగంబు
కాంతారమున నుండు వింతఫలంబు సూ మగఁడు పోయిన సతి మంచితనము
ప్రాయమున నుండు సతులకు పతులు బాయ,గలుగు దుఃఖంబునకు మేర గలదె దలఁప
ననుచు విలపించు విధవలయార్తి వినవె కుటిలజనభంగ............ 32

సీ. కురులు చక్కఁగదువ్వి విరులు చుట్టగఁ జూచి తగ దని బోధించు తన్వి యొకతె
సరిగంచుచీరలు ధరియింపఁ గని చాలవగచి దూఱుచునుండు మగువ యొకతె
యీడువారలతోడ గూడి యాడెడువేళ పిలిచి నిందించెడు పొలతి యొకతె
పట్టెమంచముమీఁద పవ్వళించినయెడ నింతచే ఱేలను నింతి యొకతె
యెల్లవేళలఁ బీడింప నెట్టు లింక, బ్రతుకఁగలవారల మటంచు బలుకుచుండు
బాలవిధవల మొఱ్ఱల బాపవలదె, కుటిలజనభంగ................. 33

సీ. బాల్యవివాహముల్ పారదోలియు మమ్ము రక్షింపరే యను రమణి యొకతె
శాస్త్రవిద్యల నేర్పి జవరాండ్ర మాఢ్యంబు బాపరే యని కుందు పడతి యొకతె
నిర్బంధవైధవ్యనిర్మూలనముచేసి కాపాడరే యను కలికి యొకతె
యశము పోగొట్టు కన్యాశుల్కముల మాని దాన మీయరె యను తన్వి యొకతె
గృహములం దుండి విలపింప నహరహంబు,జూచి సహియింపఁ జెల్లునే చుల్కఁజేసి
మాన మభిమానమును గల మనుజవరులు, కుటిలజనభంగ............ 34

సీ. కావ్యపాఠంబులు శాస్త్రసంగీతముల్ బోధించు గురువుల బుజ్జగించి
వైశేషికులు సేయు వ్యాఖ్యల వేదాంతవేద్యుల బోధల విని స్తుతించి
మాన్యవర్తనులైన మనుజులఁ దిలకించి సత్యసంపత్తికి సంతసించి
విన్నాణపుం బను లెన్నొ సేయుచునున్న పనివాండ్ర నేర్పును బ్రస్తుతించి
పరుషవాక్యఘోరేయులఁ బనులుచేయఁ, జేతగానివారల దరి జేరిపోవ
కాలమొకరీతి నుండదుగాదె జగతి, కుటిలజనభంగ 35

సీ. దయయును సత్యము శౌచధర్మంబుల నెఱింగి బ్రతుకువారలు కానబడుట లేదు
దేశభాషలలోనఁ దేజరిల్లి వినీతిగలిగిన మనుజులు కానరారు
పరకాంతలను తల్లిభాతిగా మన్నించి సంచరించెడివారి సంఖ్య తఱిగె
జంతుజాలములపై జాలిగల్గి చరించు ఘనసుమనస్కులఁ గాంచు టరిది
మాటనిల్కడ లేనట్టి మానవులును, నాడితప్పెడువార లీనాడు గలరు
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ 36

సీ. చక్కనిసాహిత్యసంపద గల్గిన పండితవర్యులు పలుచబడిరి
అనుభవజ్ఞానులైనట్టి కవీశ్వరుల్ కనబడుదినములు గడచిపోయె
సన్ననికెంబట్టుసాలుల రచియించు నేర్పరులందఱు నీల్గినారు
జీవకళలతోడఁ జెలఁగు విగ్రహముల నిర్మించు పనివాండ్రు వేలఁబడిరి
కష్టపడి జీవయాత్రను గడపనున్న, కూలిపని చేయువలయును కూటికొఱకు
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ 37

సీ. పరులపంచలఁ జేరి బ్రతుకరాదని చెప్పు శాస్త్రవినీతులు సమసిపోయె
పరులక్షేమము గోరి బ్రతుకుఁ డనుచు చెప్పు శాస్త్రవినీతులు సమసిపోయె
పరుల కెగ్గొనరింపఁ బాప మనుచు జెప్పు శాస్త్రవినీతులు సమసిపోయె
పరులఁ బూజించుటే పరమార్థ మని చెప్పు శాస్త్రవినీతులు సమసిపోయె
పరులఁ బీడించి సతతంబు బ్రతుకువారు, పరుల యాచించువారలు ప్రబలినారు
కాలమొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ 38

సీ. చిత్రచిత్రములైన చీనిచీనాంబరములఁ జేయు నేర్పెల్ల మూలఁ గొదిగె
చూడఁజూడఁగఁ గ్రొత్తసొంపు నాపాదించు చెక్కడంబులప్రౌఢి చెన్ను మాసె
వింతవింతలరంగు లెంతో మెయుల్ జూపు చిత్తరువులకళి శిథిలమయ్యె
కష్టంపుబనులైన గడియలో నెఱవేర్చు యంత్రనిర్మాణంబు మంత్రమయ్యె
పనులు చేయంగవలె నన్న పరికరముల, కొరుల యాచింపవలె నిప్పు డున్నవారు
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ 39

సీ॥ చుట్టుగోడలు లేనియట్టి లోగిళ్లను బారుతీరిన యిండ్లపంక్తిఁ జూచి
చిగురుజొంపములతో జెన్నొందుపందిళ్ల ముందుభాగములుండు మురువుఁ జూచి
ఇంటింటికడ నెంతొ యింపుగా విలసిల్లు నీపంపుపంక్తుల తేజు జూచి
అన్నమాటలఁ దప్పనట్టి ధర్మాత్ముల పాండిత్యసంపదపటిమఁ జూచి
నియమవృత్తులు లేని దుర్నీతిపరుల, తోడ గ్రీడించుచుంటివి వీనాడు నీవు
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ సత్సంగ కోటిలింగ 40

సీ॥ అశ్వత్థవృక్షంబు లందంద గన్పట్ట చల్లనివీధుల సౌరు జూచి
పచ్చనిపందిళ్ల పసమీరె చక్కఁగా బారుతీరిన యిండ్లపంక్తిఁ జూచి
వేదశాస్త్రార్థవేత్తలు పండితుల్ నీతులు బోధించు నేర్పు జూచి
ప్రజలైకమత్యసంపద గల్గి విలసిల్ల లేవడిలేని పల్లియలఁ జూచి
తేచ్చనడ నేల? నేను నీమెచ్చుబడయ, పరుల కపకారములు చేయు నరులు లేరె
కాల మొకరీతి నుండదుగాదె జతిగ కుటిలజనభంగ,............ 41

సీ॥ ధర్మశాస్త్రపురాణతాత్పర్యవేత్తలై విలసిల్లుచుండెడి విప్రవరుల
వైరివీరుల గెంతవారలైన దునుమాడి రాజ్యంబు లేలు రాజవరుల
సకలవస్తువులతో సలుపు బేహారముల్ రాణనొప్పెడు కిరాటవరుల
కనులపండువుగాఁగ గన్పట్టు పైరుల గాపాడుచుండెడి కాపువాండ్ర
జూచి సంతసించిన నీవు చూడవలసె, కలుషకార్యధౌరేయుల గాపురుషుల
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ............ 42

సీ॥ ఆలాపమున తాల నల్లన గరగించు గాంధర్వమును నేర్చు ఘనులు లేరు
మధురస్వనంబులు మల్లడిగొనుచుండ మురళిగానము సేయు నరులు లేరు
సకలజంతువులకు సంతసంబును గూర్చు వల్లకి రవళించువారు లేరు
ధన్యులు మదిమెచ్చ తాళగతి మురజరవమునఁ జూపు సరసులు లేరు
శంఖములను బూరించెడు జనులు లేరు, సరసదేశీయవిద్యలు సమసిపోయె
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ............ 43

సీ. వేదఘోషణలతో విలసిల్లు పురములు, పురముల గ్రీడించు వరసుమతులు
సుమతులు బోధించు సూనృతవాక్యముల్, వాక్యముల్ దప్పని వర్తనములు
వర్తనంబున నీతి పాటించు వటువులు, వటువులు వెన్నంటు వరసుకవులు
కవుల రక్షించెడు ఘనమహారాజులు, రాజు లేలెడి మహారాష్ట్రములును
గలిగి కన్నులపండువై కానబడెడు, దినములు గతించిపోయె నీ దేశమందు
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ............ 44

సీ. ఆకాశమండలం బవఘళింపఁగఁ జాలు కోత్తళంబులఁ గట్టు గొప్పతనము
పటుబలాఢ్యులు చేతఁ బట్టి యెత్తఁగలేని ఖడ్గముల్ నిర్మించు కౌశలంబు
కఱకువాల్వేటుల కందువారని యట్టి కవచంబులను చేయు గౌరవంబు
వాయువేగంబుతో వడి జని ఛేదించు గొఱకల నిర్మించు సరసతయును
భరతఖండనివాసుల ప్రబలకీర్తి వెలయఁజేసిన దినములు వెడలిపోయె
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ............ 45

సీ. సకలశాస్త్రజ్ఞులు చక్కగా నీతుల బోధించి మించెడు బుద్ధిబలము
సత్యసంపన్నులు సాహిత్యగరిమంబు నేర్చి వర్తించెడు నీతిబలము
నిర్మలహృదయులు ధర్మమార్గంబులఁ దప్పి చరింపని ధైర్యబలము
శాంతస్వభావులు సాహసంబును జూపి శత్రుసేనలఁ బట్టు శౌర్యబలము
భరతఖండంపుకీర్తిని ప్రబలఁజేయ, వెలయుచుండెడిదినములు వెడలిపోయె
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ............ 46

సీ. అడవి నఱ్ఱాడెడునట్టి బెబ్బులినైనఁ బట్టి బంధించెడు బాహుబలులు
ఆఁకొన్న సింగంబు నవలీల సందిట సాహసంబున బట్టు శౌర్యనిధులు
కులపర్వతంబులఁ గూఁకటివేళ్లతోఁ బెకలింపగలిన పీనభుజులు
కొండలపైనుండు కోటగోడల నెక్కి శాత్రవులను బట్టు సాహసికులు
భరతఖండంపుకీర్తిని ప్రబలఁజేయ వెలయుచుండెడిదినములు వెడలిపోయె
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ............ 46

సీ॥ మచ్చికపడునట్లు మాయమాటలఁ జెప్పి పరధనంబులఁ గొంచు బ్రతుకువారు
పూర్వార్జితములైన భూముల తెగనమ్మి కూటసాక్ష్యములకై కుందువారు
కడుపుకూటికొరకు కన్నకూతుల నమ్మి పాపులై యగచాట్ల బడెడువారు
కష్టపడి ధనంబు గడియింపగా లేక నీచకార్యంబుల నేర్చువారు
చెడుగుపనుల నాసక్తితోఁ జేయువారు, పట్టణంబులఁ బల్లెలఁ బ్రబలినారు
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ! సత్సంగ! కోటిలింగ! 48

సీ॥ పరకాంతలను జూచి మరులుగొనెడువారు, పరధనంబుల కాసపడెడువారు
పరపీడనముచేయ పరుగులెత్తెడువారు, పరులఁ జూచిన గోఁతపడెడువారు
పరుల సంరక్షింపఁ బాప మనెడువారు, పరులభాగ్యము జూచి వగచువారు
పరుల బాధించుటే పరమార్థ మనువారు, పరులమానము భంగపరచువారు
పారుబోతులు దుష్టులు పాపమతులు, పట్టణంబులఁ బల్లెలఁ బ్రబలినారు
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ 49

సీ॥ చెప్పెడిమాటలు చేసెడిచేష్టలు నొక్కటేతీరున నుండువారు
కష్టపడి ధనంబు గడియించి కూటికై పరుల యాచింపక బ్రతుకువారు
పరులకు గల్గిన బాధలఁ దలపోసి తమకు గల్గినయట్లఁ దలచువారు
దుర్మార్గవృత్తులఁ దూఱువారలఁ జేరి నీతివర్తనమును నేర్పువారు
బీదవారల దరిచేరి ప్రీతితోడ, నాదరించెడి సజ్జను లరిగినారు
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ 50

సీ॥ ఒకనాఁడు భోజనం బొదవ సంతసమంది, తినతిండి లేకున్న దిగులుపడకు
ఒకనాఁడు సుఖమబ్బ నుబ్బి వేరొకనాఁడు కష్టంబు లుండిన కందబోకు
ఒకనాఁడు పూసెజ్జ లుండిన శయనించి ఱాతినేలఁ జూచి మాలిముడవ
ద్దొకనాఁడు సంపద లుండ గర్వముజూపి లేమి గల్గిననాఁడు క్లేశపడకు
సుఖము దుఃఖము సమముగా జూచుచుండి, తలఁచుపని నిర్వహింపంగఁ దమకమందు
కార్యసాధకుఁడైన సంఘాభిమాని, కుటిలజనభంగ 51

సీ॥ పాయసాన్నముఁ దినుభంగి భక్షించుబో కష్టదినములందు గంజికూడు
ధవళాంబరంబులు తాల్చిన ట్లెంచుబో మలినవస్త్రము గట్టి పనులవేళ
పూలతోఁటలకుఁ దాఁ బోయిన ట్లెంచుబో వనములలో నుండవలసె నేని
హంసపట్టుపరుపుపై నొఱగిన ట్లెంచుబో పచ్చికబయళులఁ బవ్వళింప
కాని ధైర్య మావంతయు గదలనీక, తలఁచుపని నిర్వహింపంగఁ దమకమందు
కార్యసాధకుఁడైన సంఘాభిమాని, కుటిలజనభంగ 52

సీ॥ కాంతారసీమల కడగండ్లఁ బడుచున్న, తోడివారలు తన్ను దూఱుచున్న
సకలకష్టములును సాగనీయకయున్న, కూళలు వెన్నంటి కొసరుచున్న
బంధుగులందఱు నింద సేయుచునున్న, దారిద్ర్యదేవత తన్నుచున్న
మిత్రులు దరిఁజేరి మేలుమే లనకున్న, కార్యసాఫల్యంబు గలుగకున్న
తగనిపని బూని తంచు నధైర్యపడక, తలఁచుపని నిర్వహింపంగఁ దమకమందు
కార్యసాధకుఁడైన సంఘాభిమాని, కుటిలజనభంగ 53

సీ॥ దేశీయు లందఱు దెల్విగాంచగ నెంచు, చేతిపనుల పెంపు సేయ నెంచు
సంఘదౌర్బల్యంబు సాగదోలఁగ నెంచు, దుష్టవర్తనమును ద్రోల నెంచు
పాండిత్యవిభవంబు పాదుకొల్పఁగ నెంచు, పతితుల దుఃఖంబు బాప నెంచు
ఆర్తజనంబుల నాదరింపఁగ నెంచు, స్త్రీలకు విద్య బోధింప నెంచు
జాతిగుణభేదముల పొంత జనుట మాని, తలఁచుపని నిర్వహింపఁగ దమకమందు
కార్యసాధకుఁడైన సంఘాభిమాని, కుటిలజనభంగ 54

సీ॥ ఆఁకొన్న వేళల నాహరింపఁగ లేమి బాధ జెందఁడు కార్యసాధకుండు
తోడివారలఁ గావ దూరదేశము లేగ సరకుగొనఁడు కార్యసాధకుండు
పరులబాధల మ్రాన్ప ప్రాణహానియె యున్న సంశయింపఁడు కార్యసాధకుండు
బలహీనుఁడగు వేళ పనుల సాధింపంగ సంభ్రమింపఁడు కార్యసాధకుండు
దయయు సత్యము శౌచంబు ధర్మపథము, సజ్జనావళిగోష్ఠియు సంతరించి
జడుపు విడనాడుబో కార్యసాధకుండు, కుటిలజనభంగ 55

సీ. మకరందమును జిమ్ము మల్లెపూగుత్తుల గొంగళిపురుగులు కొఱుకునట్లు
మధురంబులైన క్రొమ్మామిపండులయందు చిన్నచీమలు చేరి చెఱుపునట్లు
కెంపమ్మిపూవుల చిందు మరందంబు తేనెటీఁగలు మూఁగి తివుచున్నట్లు
శోభాణించినయట్టి పూలహారము జూచి వానరంబులు త్రుంచివైచునట్లు
పరమపావను లగువారి పజ్జ జేరి, సద్గుణంబుల గ్రహియింపఁజాలనట్టి
దుష్టజనము లాపాదింత్రు దుర్గుణముల, కుటిలజనభంగ సత్సంగకోటిలింగ!...56

సీ. చెవుల కింపుగఁ బల్కుచిల్కలఁగని జాలిగల్గి లాలించునే గండుపిల్లి
నెమలి పింఛముప్పి నీటు జూపు నటించు విడిచిపుచ్చునె గాంచి వేఁటకాఁడు
కన్నుల కింపుగా గన్పడు లేళ్లను గని బ్రోచునట్టి సింగంబులదె
గోవులఁ దిలకించి కోపంబు జెందక ప్రేముడి జూపునే పెద్దపులులు
సజ్జనులఁ జూచి దుష్టులు సంతతంబు, హానిసేయంగ నెంతురు గాని వారు
చేయు బోధల వినగ నాశింపఁగలరె, కుటిలజనభంగ! 57

సీ. సన్మార్గవర్తులై సంచరించెడివారి దుష్టజనులటంచు దూఱుచుండు
నీతికోవిదులరై నెగడుచుండెడివారి పరమనీచులటంచు బలుకుచుండు
సకలశాస్త్రజ్ఞానసంపత్తిగలవారి జ్ఞానశూన్యులటంచు జాటుచుండు
శాంతస్వభావుల సత్యసంధుల జూచి క్రూరులనుచు తిట్టికొనుచుండు
మంచివారిని జూచి సహించలేని, దుష్టకార్యధౌరేయుఁడు దుర్జనుండు
వానరము పూలతావుల వలచునెక్కొ, కుటిలజనభంగ! 58

సీ. సిరిమించు నునుపట్టు సెల్లాల దాల్చిన, వాహనంబులు గల్గి వరలుచున్న,
తలకొని ధీవరు తలదన్నఁజూచిన, ధనధాన్యసంపత్తిఁ దనరుచున్న,
భోగభాగ్యంబుతోఁ బొంగుచునుండిన, సంపదున్నతికి గర్వింపుచున్న,
మేడలు మిద్దెలు మెండుగా గల్గిన, హెంబట్టు పరువుల నెరగుచున్న,
చేరి గోవిందుభజనల సేయుచున్న, తొడరి దీనులఁ గావని దుష్టబుద్ధి
బ్రతికియుండియుఁ జచ్చినభంగి కాదె, కుటిలజనభంగ! 59

సీ. కల్లలాడించును కపటాత్ముఁగాఁ జేయుఁ, పరులఁ జూచిన రోఁతపడఁగఁ జేయుఁ,
దొంగతనము నుప్పు దుర్వ్యసనము జెప్పు, నీచకార్యము చేయ నేర్పు జూపు,
సజ్జనులగువారి సద్దుచేయఁగనీదు, మంచిచెడ్డలు విమర్శించనీదు
పాత్రయాచకులను బారఁదోలించును పరమదురాత్మగ్రస్తుల ప్రాపుఁ జూపు
నిదియునదియని జెప్పగా నేలయింక, మంచిపనిఁ జేయనియ్యదు మనుజులనియోని
నట్టిలోభంబు విడనాడ రవని జనులు, కుటిలజనభంగ!... 60

సీ. సాధుజనంబుతో సలుపు పోరాటంబు కుటిలవర్తనుఁడైన కొండెకాఁడు
పరమపావనులను పాపాత్ము లని దూఱు కుటిలవర్తనుఁడైన కొండెకాఁడు
మంచివారికె కీడు మాటిమాటికి సేయు కుటిలవర్తనుఁడైన కొండెకాఁడు
తానెపండితుఁడని తలఁచినిందించును కుటిలవర్తనుఁడైన కొండెకాఁడు
గాన దుష్టులతో మైత్రి కలలనైన, సలుప గారాదు పండితుల్ దాని నెఱిఁగి
కొండెకాండ్రను దూరముననుండవలయు, కుటిలజనభంగ!... 61

సీ. విత్తమార్జించెడువేళ మావాఁడని చనవుజూపరె బంధుజనులు చేరి
ధనము గల్గిననాఁడు తమకు చుట్టమటంచు జాతి లాలింపరే సరస నుండి
సంపద గలనాఁడు సఖులు చుట్టములును ప్రేమతో జూడరె పెద్దజేసి
భాగ్య ముండిననాఁడు పరమపావనుఁ డని చాటుచునుండరే సభలలోన
లేమి గలనాఁడు దరిజేరి లేశమైన, సాయమొనరింపఁ డొక్కఁడు, సఖుల మంచు
చెప్పుకొనువార లానాఁడు చేరరారు, కుటిలజనభంగ!... ... ... ,... ... 62

సీ. శునకంబు పుల్లె జూచినవెంటనే బోయి కడుపాఱ నాకదే కాంక్షదీర
ఖగము బూడిదఁ జూచి కడు సంతసమునంది పొరలి సుఖింపదే భోగ్య మనుచు
పంది బురద జూచి పరితుష్టినొందదే భాగ్య మబ్బినయట్లు భావమందు
కుక్కుటంబులు పెంటకుప్పలఁ బవళించి భావింపవే పట్టుపాన్పు లనుచు
దంశములు పుండ్ల జూచిన తమకపడవె, చెప్పనేటికి దుర్జనచేష్టితముల
మందుఁ జేరితిఁ జేయుఁబో మంచిపనులు, కుటిలజనభంగ!... 63

సీ. దయగల్గి ముంజేత దానంబు లిచ్చుట, సత్యసంభాషణ సలుపుచుంట
భుజబలసంపత్తిఁ బొల్పారుచుండుట, వినయాదిగుణముల వెలయుచుంట
సద్వర్తనముఁ బూని చరియించుచుండుట, పరుల దూషింపక బ్రతుకుచుంట
నిర్మలవృత్తిమై నీతిగా మనుచుంట, ధర్మమార్గంబును దప్పకుంట,
మానవులమనోపేక్షల మసలినట్టి, దినములు గతించిపోయె నీదేశమందు
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ! సత్సంగ! కోటిలింగ! 64

సీ. కాయఁగూరలఁ దాము కడుపారఁ దినువారు మాంసాశనంబుల మరిగినారు
స్నానసంధ్యాద్యనుష్ఠానంబు గలవారు క్రూరవృత్తుల నారితేఱినారు
విద్వాంసులై చాల వినుతికెక్కినవారు పంచబూఁతులలోన ప్రబలినారు
సత్యశౌచాదుల సలుపనుండెడివారు దుష్టమార్గంబులఁ దూఱినారు
వేదశాస్త్రసంవేద్యులై వెలయువారు, తప్పుసాక్ష్యంబు లీయంగఁ దలఁచినారు
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ 65

సీ. అనుదినంబును విందు లారగింపఁగఁ జేసి భాగ్యవంతులపొత్తు బడయువారు
ఋణముచేసియునైన నీటుగా దుస్తుల ధరియించి బండ్లెక్కి తిరుగువారు
తనజీవి నొరులకైఁ గనఁబరుపఁగ నెంచి బీదవారల నాజ్ఞ పెట్టువారు
ఆశార్థులై వచ్చు యాచకజనులపై సుదోగ్రగర్వంబు నూఁదువారు
పాపములఁ జేయ సంకోచపడనివారు, పట్టణావళిలోఁ జాలఁ బ్రబలినారు
కాల మొకరీతి నుండదు గాదె జగతి, కుటిలజనభంగ 66

సీ. కాయకష్టంబున గడియించి తనవారి పోషించుకొనలేని పురుషుఁ డొకఁడు
సన్మార్గవృత్తిమై సతి సుతనిచయంబు మనుపఁగాఁజాలని మనుజుఁ డొకఁడు
శ్రీమంతులగువారు చేయుదానము జూచి సహియింపఁగాలేని జడుఁ డొకండు
పరులకష్టంబులఁ బాఱదోలెడువారి బాధింపఁగాఁ జూచు భ్రష్టుఁ డొకఁడు
సంతతము శాంతమూర్తులసరసఁ జేరి, క్రూరబుద్ధు లాపాదించి నేఁడెంచి
కఠినహింసల నాజ్ఞేయఁగాఁ దలంత్రు, కుటిలజనభంగ 67

సీ. ధనముగల్గినవాఁడు త్రాఁగుబోతైనను బుద్ధికలాఁడని పొగడుచుంద్రు
భాగ్యముండినవాఁడు పాపాత్ముఁడైనను సన్మార్గుఁడని వాని జాటుచుంద్రు
శ్రీమంతుఁడగువాఁడు చెనఁటియై మెలఁగిన ధర్మతత్పరుఁడని తలఁచుచుంద్రు
రొక్కముండినవాఁడు రోఁతపనులఁ జేయ గుణవంతుఁడని చెప్పి కులుకుచుంద్రు
మాయవేషంబులను వేసి మహిమఁ జూపి, భాగ్యవంతులపంచల బ్రతుకునట్టి
బుద్ధిమాలిన సోమరిపోతు లెపుడు, కుటిలజనభంగ 68

సీ. భాగ్యవంతులటంచు పలుకుచుందురు కాని పిడికెడుబిచ్చంబు పెట్టలేరు
ధర్మతత్పరులంచు తలఁచుచుందురు కాని కడగండ్లఁబడువారిఁ గానలేరు
సత్యసంధులటంచు జాటుచుందురు కాని ఋజుమార్గవర్తన నేర్వలేరు
నీతిమంతులటన్న ఖ్యాతిగాంతురు గాని దుర్నీతిమార్గంబు తొలఁగలేరు
దుర్జయులు మీఁదెఱుంగక త్రుళ్లిపడుచు, పైపటాటోపములఁజూపి బయలుపడరె
వారికడ నుండునట్టి దుర్వర్తనంబు, కుటిలజనభంగ 69

సీ. విద్యచేతను జాల వెలయుచునుండిన వర్జింపఁదగువాఁడు దుర్జనుఁడు
వెలలేనిసంపద విఱ్ఱవీఁగుచునున్నఁ వర్జింపఁదగువాఁడు దుర్జనుండు
భక్తితత్పరతతోఁ [illegible]రుల బూజించిన వర్జింపఁదగువాఁడు దుర్జనుండు
తేనెలూరఁగ నోటఁ దియ్యనిమాటాడ వర్జింపఁదగువాఁడు దుర్జనుండు
కార్యసాధనమునకునై కపటవృత్తి, బూని చరియించువేళల బుద్ధిమంతు
లనఁగఁ గనఁబడుచుంద్రు దుర్జనులు జగతి, కుటిలజనభంగ ... ...

సీ. సారస్వతాంబోధి సంచరింపఁగనున్న సద్గురుండను తెప్ప సంగ్రహించి
గడితేరవలయును గాని యూరక శాస్త్రపరిచయం బబ్బునే పామరులకు
నిర్మలసలిలంబు నిశ్శేషపద్మంబునై విరాజిల్లు సరోవరంబుఁ
జొత్తెంచు మహిషంబు సుకముగా నుంచక పద్మాకరంబును పాడువార
జేసి పంకిలమై యొడ్డు చేరునట్లు, గురులకడ విద్యనేర్వని కూళజనులు
భాష దుర్మలినంబుగా జేసి చెడరె, కుటిలజనభంగ 71

సీ. ధర్మాత్ము లగువారిఁ దా గౌరవింపఁడు, కుజనులదరిఁ జేరి కులుకుచుండు
నీతికోవిదులను నిరసించుచుండును, బుద్ధిమాలినవారిఁ బొగడుచుండు
శాంతచిత్తులఁ జూచి సతతంబు దూఱును, కాపురుషులఁ జాల గౌరవించు
నిర్మలహృదయుల నింద సేయుచునుండు, మలినమానసు లైన మదిని మెచ్చు
కోవిదులగోష్ఠి చెవిఁ బెట్టఁ గొందుచుండు। మంచిపని జేయువారల మాట కెప్పు
డడ్డుపడుచుండు పండితంమన్యుఁ డెపుడు। కుటిలజనభంగ సత్సంగ కోటిలింగ 72

సీ. దిశలఁ గన్గొనువేళ దిశలఁ గన్గొనుచుండు, నడచుచునుండిన నడచుఁ దాను
రెక్క విదల్చిన రెక్క విదల్చును, పవ్వళించినయెడఁ బవ్వళించు
వింతఁ జూపెడువేళ వింతఁ జూపుచునుండు, నాహరింపుచునున్న నాహరించు
సొగసు జూపెడుతరి సొగసు జూపుచునుండు, మొగము ద్రిప్పుచునున్న మొగము ద్రిప్పుఁ
గాని పంజరమునఁ జిల్క కంత మెచ్చి। పలుకవేలఁ గ్రీడ పలుకగలదె?
చెప్ప నేటికి మూర్ఖులచిత్తవృత్తి?। కుటిలజనభంగ 73

సీ. పరుల బాధలఁ బెట్టి బ్రతుకుచుండుటకంటె, కష్టార్జితం బొక్కటైన [illegible] మేలు
పరుల యాచించిన పాయసాన్నముకంటె, గాలి [illegible] గంజి [illegible] మేలు
పరపీడనముఁ జేయు ప్రాభవంబునకంటె, బాధ నెట్టని పేదబ్రతుకు మేలు
పరుల హింసించి సత్తువుఁ బెట్టుటకంటె, కుడిచి కూర్చుండుట కొంత మేలు
దుర్నయులు మీ రెఱుంగక త్రుళ్ళిపడుచు। కష్టపడి జీవయాత్రను గడపలేక
సిగ్గుమాలినపనులను జేయు టరుదె?। కుటిలజనభంగ 74

సీ. కాషాయవస్త్రంబుఁ గట్టి వర్తించిన, పట్టెనామంబులఁ బెట్టుకొన్న
జపమాలఁ జేఁ బూని జపియించుచుండిన, మెయినిండ భస్మంబు మెత్తుకొన్న
స్నానసంధ్యాద్యనుష్ఠానంబు లుండిన, వేదాంతవేత్తయై వెలయుచున్న
ప్రామిడి నెన్నియో పాతకంబులఁ జేసి, పరమభక్తుండ ననఁబడెను [illegible]
పరుల కపకారములు చేసి బ్రతుకుచుండి। వైపటాటోపములఁ జేయఁ బూనుకొన్న
పరమదుర్మార్గవృత్తుల బాయగలఁడె। కుటిలజనభంగ 75

సీ. విద్వాంసులును తత్త్వవిదులు శాస్త్రజ్ఞులు జ్ఞానసంపన్నులు మాననీయు
లధ్యయనాపరు లధికబలాఢ్యులు సకలలోకజ్ఞానచతురమతులు
పరమధార్మికులును భక్తితత్పరులును కరుణాంతరంగులు వరసుమతులు
పరులకు నీతులఁ గఱపుచు నెక్కుండ్రు విహరింపుచుందురు రహరహంబు
నందు నొక్కరుఁడైనఁ దా ననవరతము। నితరులకు చెప్పునట్టుల మతిఁదలంచి
మెలఁగునో లేదో యననేల మేఁటిపలుకులు। కుటిలజనభంగ 76

సీ. పరలోకసౌఖ్యంబుఁ బడయఁగావలె నంచు, ఘోర తపము చేయఁ గొన్ని నాళ్లు
సకలతీర్థంబుల సందర్శనమునఁ జేకూరు పుణ్యం బని కొన్ని నాళ్లు
సకలాగమజ్ఞానసార మెఱుంగుటే పున్నె మనుచు నెంచి కొన్ని నాళ్లు
సజ్జనావళిసేవ సతతంబుఁ జేయుచోఁ గూడు స్వర్గం బని కొన్ని నాళ్లు
మానసంబులఁ దలపోసి మరుగుటేల?। ధర్మసత్యశౌచంబులఁ దాల్చి నరులు
కష్టపడి జీవయాత్రను గడపరావె। కుటిలజనభంగ 77

సీ. కడగండ్లఁ బడువారిఁ గాపాడవలె నంచు మదిలోనఁ దలపోసి మరుగుచుండు
దిక్కుమాలినవారి నెక్కుడుదయతోడ, నాదరింపఁగ నెంచు ననవరతము
వికలాంగులను జూచి వెతఁజెంది సతతంబు కరుణనై గాఁపాడ పరువులెత్తు
బలవిహీనులయెడఁ బరమాదరముఁ జూపి యురుబలాఢ్యులఁ జేయ నుత్సహించు
పరుల బాధలఁ ద్రోలఁగింపఁ బాటుపడును। జాతిమతభేదములపొంతఁ జనుట మాని
కరుణ గలిగినవాఁ డెంచెడు నగుఁడు జగతి। కుటిలజనభంగ 78

సీ. బాల్యంబునం దాఁటపాఁటల నాసక్తి గలిగి వర్తింతురు తెలివిమాలి
తరుణప్రాయంబునఁ దరుణులపై నాసఁ జెంది క్రీడింతురు సిగ్గుమాలి
కౌమారదశయందు కడగండ్లఁ బడలేక కుందుచునుందురు మందబుద్ధి
బ్రదికియుండినవేళ బ్రహ్మంబు నెఱుఁగక చచ్చుచునుండ్రు దుర్జనులు జగతి
ధర్మసత్యశౌచంబులఁ దాల్చియుంట। జీవితమునకు పరమార్థచింత యనుచు
నెఱిఁగి వర్తించుఁబో పుణ్యచరితుఁ డెపుడు। కుటిలజనభంగ 79

సీ. సకలవిద్యారహస్యముల నేర్వఁగ లేదు, వినయాదిగుణముల నెఱుఁగ లేదు
నీతివర్తనుఁ డన్న ఖ్యాతిఁ బొందఁగ లేదు, ధర్మస్వరూపంబు దాల్ప లేదు
పుట్టినదేశంపుగుట్టు గానఁగ లేదు, ఐశ్వర్యసంపత్తితోఁ దనర లేదు
పరులకష్టంబులఁ బాఱఁదోలఁగ లేదు, కనువిచ్చి దేశంబు గాంచ లేదు
జన్మ మెత్తిన దాది నా శక్తికొలఁది నవదలకు దోఁడుసూపలే దనుచు, [illegible]
మదిని విలపించు దేశాభిమాని యెపుడు। కుటిలజనభంగ 80

సీ. సర్వభూతములకు సాక్షివై వెలుఁగుచు, నీగుణత్రయమున [illegible]
బ్రహ్మాండ సంతతిఁ బ్రజ్వరిల్లుచు నుండి, సూక్ష్మదేహంబునఁ జొచ్చియుండు
తనయందు నఖిలభూతములు పుట్టుచునుండ, భౌతికదేహంబు [illegible]
నానందరూపమై యలరారుచుండియుఁ, గ్రోధమోహంబులఁ [illegible]
నారి! మాయాప్రవర్తితంబైన [illegible]
నాదిమధ్యాంతశూన్యమై యలరుచుండు। కుటిలజనభంగ 81

సీ. విజ్ఞానవనవాటి విహరించి యుపనిషద్ఫలరసంబులఁ గ్రోలి బ్రతుకువారు
సురుచిరకీర్తిప్రసూనంబుఁ దాల్పంగ నీతిమార్గంబుల నెసఁగువారు
విమలసత్యవ్రతావిర్భూతసౌరభపుష్పనామంబులఁ బూనువారు
సంఘాభివృద్ధిసంస్కారకృత్యములు నా [illegible]
పాటుపడి జీవయాత్రను బగటువారు। జనులక్షేమంబుఁ గోరుచు [illegible]
చేయఁదగినది మానవసేవ గాదె। కుటిలజనభంగ 82

సీ. భాషాభిమానంబుఁ బడయఁగావలె నన్న, నీతిమార్గంబుల [illegible]
సంఘసంస్కారంబు సలుపగావలె నన్న, పరులసౌఖ్యముఁ [illegible]
నీచజాతుల వృద్ధి నెఱపఁగావలె నన్న, నష్టమార్గంబులఁ [illegible]
దారిద్ర్యదేవతఁ దరుమఁగావలె నన్న చేతిపనులఁ బెంపుచేయ[illegible]
కర్మవిద్యాలయంబులఁ గట్టనున్న। పతితులై సంతతము కష్టపడెడువారి
చేయఁదగినది మానవసేవ గాదె। కుటిలజనభంగ 83

సీ. గ్రుడ్డివారని యటంచు కుంటివారని యటంచు వీధుల యాచించి విసుగువారి
గడ్డలు లేవంచు కూడు లేదనుచు నెల్లప్పుడుఁ గుందుచు నుండునట్టివారి
కడుపు మాడెదు నంచు కాళ్ళు లాగు నటంచు నడచుచు వీధుల నరుగువారి
పడరానికష్టముల్ పడుచుండి దిన మొక్క-యేడుగా పొది నెంచి యేడ్చువారి
దీనజనులను జ్ఞానవిహీనజనుల। నుద్ధరింపంగవలె నన్న బుద్ధి గలిగి
చేయఁదగినది మానవసేవ గాదె। కుటిలజనభంగ 84

సీ. దుష్టబుద్ధి యటంచుఁ దొలఁగఁద్రోయుటకన్న చేరఁదీయుచు బాగుచేయ మేలు
నీతిమాలినవారి నిందసేయుటకన్న మంచిమార్గముఁ జూపి మనుప మేలు
అనృతవాదు లటంచు నపహసించుటకన్న సత్యసంధులఁ జేయఁ జాల మేలు
త్రాఁగుఁబోతు లటంచు సాఁగఁద్రోలుటకన్న నీతివర్తనమును నేర్ప మేలు
సంస్కరించెడువారె పో సత్యవంతు। లట్టివారల మార్గంబు ననుసరించి
చేయఁదగినది మానవసేవ గాదె। కుటిలజనభంగ 85

సీ. బ్రహ్మాండ మంతట ప్రజ్వరిల్లుచునుండి మానసవీధిలో మసలు నెద్ది
అణురూపమును దాల్చి యనవరతంబును చావు పుట్టుక లేక జరుగు నెద్ది
పుత్రమిత్రకళత్రశత్రుభావంబున దేహగేహంబులఁ దిరుగు నెద్ది
తనవారి పెరవారి తాగతప్యముఁ జేసి శత్రుమిత్రత్వంబు సలుపు నెద్ది
ఆదిమధ్యాంతశూన్యమై యలరు నెద్ది। యట్టి పరమాత్మ నిత్యమౌ టంద నెఱిఁగి
చేయఁదగినది మానవసేవ గాదె। కుటిలజనభంగ 86

సీ. భూమధ్యమంబును బొందియుండిన దెద్ది, జలమయంబునను ప్రజ్వరిలు నెద్ది
సకలభూతములకు సాక్షియై నిత్యమై నాశనరహితమైనట్టి దెద్ది
జాతిభేదము లేక జరుగుచుండెడి దెద్ది, కలిమిలేములు లేక గ్రాలు నెద్ది
ఆనందరూపమై యలరుచుండెడి దెద్ది, విమలవిజ్ఞానమై వెలయు నెద్ది
అట్టి పరమాత్మ నిత్యమౌ టంద నెఱిఁగి। దయయు సత్యము శౌచంబు దాల్చి కరము
చేయఁదగినది మానవసేవ గాదె। కుటిలజనభంగ 87

సీ. దుర్బలు రగు,వారి దుర్భరమగు జీవయాత్ర సౌఖ్యంబుగా నరుగుకొఱకు
రోగపీడితుల నారోగ్యులుగాఁ జేసి పరులబాధల మాన్పి బ్రతుకుకొఱకు
కరుణావిహీనులఁ గరుణాంతరంగులఁ గావించి కాలంబు గడపుకొఱకు
దుష్టచిత్తుల జ్ఞానతుష్టచిత్తులఁ జేసి పరమశాంతంబును బడయుకొఱకు
సజ్జనావళి సద్గోష్ఠి సలుపుకొఱకు। వివిధకార్యధౌరేయులై వెలయుకొఱకు
చేయఁదగినది మానవసేవ గాదె। కుటిలజనభంగ 88

సీ. సకలజంతువులకు చావు నైజం బని తెలిసియు మనుజులు తెలివిమాలి
చచ్చినవారికై చాల దుఃఖింపుచుఁ గాలంబు వృథసేయఁ గార్య మగునె?
చెడనేని దేహంబు చెడుఁగాని జీవుండు చెడ డంచు నెంచి నిశ్చింతమతిని
బ్రతికియుండినవేళ పాటుపడుచు మేలు సేయవలయు గాదె చింతపక్క
సకలజనములు తమవారె చర్చసేయ। గాన నరులకు సౌఖ్యంబు గలుగు కొఱకు
చేయఁదగినది మానవసేవ గాదె। కుటిలజనభంగ 89

సీ. నీఁటిలోఁ జెట్లక్రీనీడ గన్పడురీతి దేహి దేహములందుఁ దేజరిల్లు
న నిలప్రపంచంబునందు నిండినశక్తి సర్వదా మనలోన సంచరించు
సకలభూతములకు సాక్షియై నిలిచిన పరమాత్మ మనయందు పరిఢవిల్లు
పంచభూతంబులు పరమాత్మరూపమై దేహగేహంబులఁ దిరుగుచుండు
జాతిగుణభేదములు లేక చావులేక। వెలుఁగు దేహికి నాశంబు గలుగ దనుచు
దలఁచు సుజ్ఞాను లందఱు తరలినారు। కుటిలజనభంగ 90

సీ. విద్యాలయంబుల వెలయఁజేయుట, చేతిపనులవృద్ధికొఱకు పాటుపడుట
కుంటివారలకును గ్రుడ్డివారలకును నన్నవస్త్రము లిచ్చి యాదుకొనుట
కఱవుకాలంబున కడగండ్లఁ బడుచుండు మనుజుల దయతోడ మనుపుచుంట
పాత్రయాచకుల నపారకరుణఁ బ్రోచి ధనవిహీనులఁ బ్రీతిఁ దనుపుచుంట
తమకు విధియని తలఁచెడు ధనికులెల్ల। కానఁబడుచుండు దినములు గడచి పోయె
కాల మొకరీతి నుండదు గాదె జగతి। కుటిలజనభంగ 91

సీ. కస్తూరికార్ద్రవగర్భవీచిమతల్లి కడుపార నెవ్వానిఁ గన్నతల్లి
దీనజనంబుల మానససీమ లెవ్వాఁడు ఫలింపఁగఁజేయు పంటకాఁపు
విద్యార్థిశిష్యుల వెత దీర్చి యెవ్వాఁడు పరితుష్టి నొందించు పాడిమొదవు
ఆర్తజనంబుల ననిశంబు నెవ్వాఁడు కరుణమై కాఁపాడు కల్పశాఖి
యాతఁడు వెలుఁగొందు రామరావనఁగ బుధుఁడు। కరము పొగడఁగఁ గొంగుబంగారమగుచు
వాని కిది పూలహారమై వఱలుఁగాక। కుటిలజనభంగ సత్సంగ కోటిలింగ 100

మానవసేవ.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములఁ జర్చించు

సచిత్ర మాసపత్రిక.

రాజమహేంద్రవరము.

పత్రికాసంపాదకులు—నాళము కృష్ణారావు, సత్యవోలు అప్పారావు.

మ. గరిమన్ స్వర్ణ మనేకభూషణములై గన్పట్టు చందంబునన్
పరమాత్ముం డఖిలప్రపంచమయుడై భాసిల్లు గానన్ జరా
చరరూపోజ్జ్వలసర్వభూతములకున్ సంప్రీతి గావించుచున్
నిరతిన్ మానవసేవ సర్వజనముల్ నిత్యంబు సేయందగున్

భూమండలమున మన భరతఖండము తక్క తక్కిన దేశములెల్ల నాగరికాగ్రగణ్యములై సమస్తసౌఖ్యములతోఁ దులతూగుచు భూలోకస్వర్గములై [illegible] భాసిల్లుచున్నవి. నిన్న మొన్నటివఱకును గన్నులు దెఱవని [illegible] గాఢనిద్రనుండి మేల్కాంచి యుక్కు నెట్టున మహోన్నతదశ [illegible].

అనేకశతాబ్దములకు బూర్వమే లోకపూజ్యులగు మహాఋషులచేతను, [illegible] ఖ్యాతయశులగు చక్రవర్తులచేతను, దేశభక్తులగు ప్రజలచేతను ప్రకాశించుచు సకల లోకగురుపీఠము నధిష్ఠించిన మన భరతవర్షము నేడు కళావిహీనమై యధఃపతిత మగుచున్నది.

అశేషశేముషీధురంధరు లగు దేశబంధు లహోరాత్రములు శ్రమపడి సము పార్జించిన జ్యోతిశ్శాస్త్రము గగనకుసుమ మైనది. వైద్యశాస్త్రములు [illegible] గానరాకున్నవి. శిల్పములు స్వల్పము లైనవి. చేతిపనులు చేజాఱిపోయినవి.

అజ్ఞానవ్యాధిగ్రస్తమై ప్రాణమాత్రావశిష్టమై యున్న మన దేశదేహమును సమయసముచితోపాయసిద్ధౌషధసేవనంబున నారోగ్యయుక్తము జేయక [illegible] కాల ముపేక్షించితిమేని యపాయము సంభవించును. కావున మన యార్యసంప్ర దాయమును సముద్ధరింపవలయును. మన యాచారముల సంస్కరించుకొనవలయును. సారస్వతము నుజ్జీవింపజేయవలయును. ప్రకృతిశాస్త్రముల [illegible]

ఇవ్విధమున మానవసేవ సేయవలయునని యీ 'మానవసేవను' నెలకొల్పి నారము. మానవసేవయే దేశసేవయు, దేశసేవయే యీశ్వరసేవయు, [illegible] దీనిం జేపట్టి మీ పట్టినవలెఁ బోషించుభారము మీపయిం బెట్టినారము.

64 పుటలను గలిగి, చిత్రపటశోభితమై విలసిల్లు నీపత్రిక సర్వజనసులభ ముగ నుండునట్లు సంవత్సరమునకు రు. 3 లు మాత్రమె చందా నేర్పఱచినారము. అభిమానులకు రు. 5 లు; పోషకులకు రు. 10 లు; రాజపోషకుల యాదరము వారి యనుగ్రహాధీనము.

మానవసేవాకార్యస్థానమున వెలకు దొరకు గ్రంథములు.

1. కబీరు.—(ఇందు చరిత్రాంశము వచనముగను, ఉపదేశములు పద్యములుగ నుండును) అత్తిలి సూర్యనారాయణగారిచే రచియింపబడినది. 0-2-0

2. బంగాళాదుంప.—నిడదవోలు వేంకటరావుగారిచే రచియింపబడినది. 0-2-8

3. అగ్గిపెట్టెలయంత్రశాల.—కందుల శ్రీమన్నారాయణగారిచే రచియింపబడినది. 0-4-0

4. లోకపావనశతకము —(ఇందలి పద్యములు భక్తిరసము నొలికించును) ఆదిపూడి సోమనాథరావుగారిచే రచింపబడినది. 0-2-0

5. కోటిలింగశతకము.—(రామలింగేశశతకమును సరించి వ్రాయబడినది. ఇందలి పద్యములు నీతిని దేశభక్తిని పురికొల్పును.) సత్యవోలు అప్పారావుగారిచే రచియింపబడినది. 0-3-0

6. స్త్రీలయెడ మనము గావించు పంచమహాపాతకములు. నాళము కృష్ణారావుగారిచే రచియింపబడినది. 0-1-0

7. వీరమతి.—(వీరరసప్రధానమైన యేడంకముల నాటకము. ఇందు దేశాభిమానము, స్వార్థత్యాగము, స్త్రీసాహసము ప్రదర్శింపబడును) మంగిపూడి వేంకటశర్మ, ముట్నూరి వేంకటసుబ్బారాయడుగార్లచే రచియింపబడినది. 0-10-0

8. భారతీయసందేశము.—(స్వదేశాభిమానమును, విదేశయాత్రవలని ప్రయోజనములను వెల్లడించు నొక భాణము.) కవుకొండల వేంకటరావుగారిచే రచియింపబడినది. 0-1-6

9. భక్తితరంగిణి.—(ఇందు భగవద్భక్తి, దేవభక్తి, మానవసేవ మున్నగువాని గూర్చినపద్యములు గలవు.) 0-2-0

Scanning

11/12/02 Telugu Books

Afternoon section
from 2 → 10.

~~TOT.~~
Title of the Book:

Sri Ramayanam - Kiskinandakanda

Scanning completed on 11/12/02

Total No of page → 490

SR~~Raju~~

2) Title of the Book

Raju, KaviRaju Premikudu.

Total No of Pages. → 130

Completed